# మే 15లోగా పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

25 శాతం నిధులు ముందస్తుగా మంజూరు
అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి పనులపై మండల సమాఖ్య సంఘాలు, సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ – 16: పాఠశాల అభివృద్ధి పనుల ప్రతిపాదనలను అమ్మ ఆదర్శ కమిటీలు త్వరితగతిన రూపొందించి పనులను మే 15లోగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి మిగతా 2లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం, ఏప్రిల్ 17, 2024 పేజీలు : 07

# కళ్యాణంకు ముస్తాబు

### శ్రీ సీతారాముల కళ్యాణంకు ముస్తాబైన రాజన్న క్షేత్రం





వేములవాడ, ఎప్రిల్ 16, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర ఆలయంలో నేడు శ్రీసీతారాముల కళ్యాణానికి ముస్తాబైంది. ప్రధాన ఆలయం ప్రాంగణంలో క్షేత్రపాలకుడు అనంత పద్మనాభస్వామి, శ్రీసీతారామచంద్రమూర్తి ఆలయాలు కొలువై ఉండటంతో హరిహరక్షేత్రంగా విరాజిల్లుతుంది. వేములవాడ ఆలయంలో శివుడికి, రాముడికి సమానంగా పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణం కన్నుల పండువగా అత్యంత వైభవంగా జరుగుతుంది. శ్రీరామనవమి సందర్భంగా నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉగాది నుంచి ఆలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు కొనసాగుతున్నాయి. మహాశివరాత్రి జాతర తర్వాత ఆలయంలో జరిగే మరో పెద్ద జాతర శ్రీ సీతారామాకళ్యాణానికి భారీగా భక్తులు వస్తారనే అంచనాలతో మిగతా 7లో..

- కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి
- శివుడిని పెళ్లాడనున్న శివపార్వతులు, హిజ్రాలు
- సాయంత్రం పురవీధుల్లో రథోత్సవము







# రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- కొనుగోలు కేంద్రంలో అవసరమైన వసతులు కల్పించాలి
- రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి
- జగిత్యాల కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా
- తాటిపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) : ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన వసతులు కల్పించాలని, అదే విధంగా రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చే వరి ధాన్యాన్ని ఆరబెట్టుకొని తీసుక రావాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం జగిత్యాల గ్రామీణ మండలంలోని తాటిపెల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు రైతులు మిగతా 2లో..

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి



మొదటిపేజీ తరువాయి..
తీసుకువచ్చే వరి పంటను ఆరబెట్టుకొని తీసుకురావాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు సమస్యలు వచ్చినపుడు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800425 8187 కు ఫోన్ చేసి సమస్యను తెలియజేయవచ్చని అన్నారు. రైతులు తీసుక వచ్చిన వరి ధాన్యం తేమశాతంను కలెక్టర్ పరిశీలించారు. వేసవి కాలంలో రైతులు జాగ్రత్తగా ఉండాలని, ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుక వచ్చిన వరి పంట వివరాలను రికార్డ్ చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు షేడ్ (నీడ), త్రాగు నీరు, ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. వరి ధాన్యం ధరలు, టోల్ ఫ్రీ నెంబర్ తెలిసే విధంగా బోర్డ్ లు ఏర్పాటు చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్ రావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హతిరాం, జగిత్యాల రూరల్ తహశీల్దార్ రామ్ మోహన్, ఐకేపీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ వ్యాన్ ఢీకొని చిన్నారి అరిబా మృతి



మల్యాల, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) : స్కూల్ వ్యాన్ కింద పడి ఏడాదిన్నర అరిబా (18 నెలల) చిన్నారి మృతి అన్న ను స్కూల్ కు ఎక్కించాడానికి వెళ్తుండగా వ్యాన్ వద్దకు వెళ్లి వ్యాన్ కింద కింద పడడంతో మృతి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. మల్యాల మండలం మద్దుట్ల గ్రామానికి చెందిన ఎండి హసీనా మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో కొడుకు సాజిత్ ను సరస్వతి విద్యానికేతన్ స్కూల్ బస్సు టీఎస్ 21 టి 4012 రాగా ఎక్కించి సమయంలో హసీనా కూతురు ఎండి అరిబా స్కూల్ బస్సు ముందు వైపు రాగా బస్సు డ్రైవర్ గమనించక బస్సును ముందుకు పోనించడంతో అరిబా తలపై టైరు ఎక్కడంతో తలకు తీవ్ర గాయలవడంతో జగిత్యాల ఆస్పత్రికి తరలించగా పాప చనిపోయినది అని నిర్ధారించినారు. బస్సు డ్రైవర్ ఎనగందుల రవీందర్(40) తండ్రి శ్రీహరి పాప వచ్చిన విషయం గమనించక స్కూల్ బస్సును అతివేగంగా అజాగ్రత్తగా నడిపి టక్కరి ఇవ్వగా పాప మరణించింది అని తల్లి హసీనా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అబ్దుల్ రహీం తెలిపారు.

## శ్రీరామనవమి"కి ముస్తాబైన ఆలయాలు

**శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో**
**కన్నుల పండుగగా రాములోరి కళ్యాణం**



జగిత్యాలటౌన్, ఎప్రిల్ 16 (ప్రజా జ్యోతి): శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ నవమి రోజున పునర్వసు నక్షత్రంలో అభిజిత్ లగ్న సుముహూర్తమున పాంచరాత్ర ఆగమం ప్రకారం తిరు శ్రీ సీతారామచంద్రుల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవం

# మే 15లోగా పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



మొదటిపేజీ తరువాయి..
అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి పనులపై మండల సమాఖ్య సంఘాలు, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలో ఉన్న 516 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేశామని, వీటిలో ఇప్పటి వరకు 182 పాఠశాలల్లో అభివృద్ధి పనుల ప్రతిపాదనలు మాత్రమే సిద్ధం చేశారని,చేపట్టాల్సిన పనులు గుర్తించి వెంటనే వాటి ప్రతిపాదనలు రూపొందించా లని కలెక్టర్ అన్నారు. పాఠశాల అభివృద్ధి పనుల గ్రౌండింగ్ పై సైతం ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పాఠశాలల అభివృద్ధి కోసం రూపొందించిన ప్రతిపాదన లో 25 శాతం నిధులు ముందస్తుగా అమ్మ ఆదర్శ పాఠశాలలకు మంజూరు చేయడం జరుగుతుందని, వీటిని వినియోగించుకొని పనులు వెంటనే గ్రౌండ్ చేయాలని, పనులు రికార్డ్ చేసిన వారం రోజులలో బిల్లులు చెల్లించేలా ఏర్పాట్లు చేశామని , నిధులకు ఎటువంటి ఇబ్బంది లేనందున పాఠశాల అభివృద్ధి పనులు అత్యంత ప్రాధాన్యతతో సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన ఎలక్ట్రికల్ వస్తువులు, ఇతర చిన్న, చిన్న పనులు వెంటనే పూర్తి చేయాలని, వాటికి అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాల వద్ద 25 వేల రూపాయల ఎమర్జెన్సీ ఫండ్ ఉంటుందని, వీటిని అమ్మ ఆదర్శ కమిటీ సభ్యుల తీర్మానంచే వినియోగించుకోవచ్చని, ఎటువంటి ప్రతిపాదనలు, రికార్డులు అవసరం లేదని అన్నారు. 25 వేల నుంచి లక్ష రూపాయలు ఖర్చు పనులను స్థానిక ఎంపిడిఓ, లక్షకు పైగా ఖర్చుతో కూడుకున్న పనులను జిల్లా స్థాయిలో పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలంలో ఉన్న మండల సమాఖ్య సంఘం ఆ మండల పరిధిలో ఉన్న పాఠశాలల అభివృద్ధి పనులపై రివ్యూ నిర్వహించాలని, ప్రతి పాఠశాలలో రూపొందించిన అభివృద్ధి పనుల ప్రతిపాదనలను స్క్రూటినీ చేయాలని, పనుల ప్రతిపాదనలను ఫైనల్ చేసిన తర్వాత 25 శాతం నిధులు ముందస్తుగా మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తున్నామని, పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే తప్పనిసరిగా బాలికల టాయిలెట్లు, బాలుర టాయిలెట్లు, త్రాగు నీటి సరఫరా, తరగతి గదిలో ఉన్న మైనర్ రిపేర్లను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను సంబంధిత అమ్మ ఆదర్శ కమిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మౌళిక వసతుల కల్పన పనులను గుర్తించాలని, వాటికి ప్రతిపాదనలు రూపొందించి మే 15 నాటికి పనులు పూర్తయ్యే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. మహిళా సంఘాలు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి పాఠశాల అభివృద్ధి పనులు నాణ్యతతో జరిగేలా చూడాలని, మన పిల్లలు చదువుకునే పాఠశాలలో అత్యంత శ్రద్ధ వహించి మౌళిక వసతుల కల్పన పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పాఠ్యాంశాలు బోధిస్తున్నా మని, పేరెంట్ టీచర్స్ మీటింగ్, విద్యార్థులను క్రీడలలో, చదువులో ప్రోత్సహించడం, సైన్స్ ఫెయిర్ నిర్వహణ, టిఎల్ఎం ద్వారా విద్యా బోధన వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. ప్రైవేటు పాఠశాల కంటే నైపుణ్యం అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారని, ప్రభుత్వం కూడా ప్రైవేట్ కు దీటుగా వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను పంపాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కావాల్సిన మార్పులపై ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ. నరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి డీ. మాధవి, డిఆర్డిఓ రవీందర్, ఈ. ఈ. పి.ఆర్., జిల్లా మహిళా సమాఖ్య ప్రెసిడెంట్ సరస్వతి, మండల సమాఖ్య సభ్యులు, మహిళా సంఘ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి అని కలిసిన మామిడి నారాయణరెడ్డి



జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం మెట్ పల్లి చెరుకు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాలో ఉన్న ఏకైక వ్యవసాయ ఆధారిత పరిశ్రమ అయిన ముత్యంపేట చక్కెర కర్మాగారాన్ని తెరిపించేందుకు ప్రభుత్వపరంగా సహకారం అందించాలని కోరారు. చక్కెర ఫ్యాక్టరీని నమ్ముకొని ఎంతోమంది రైతులు ఇక్కడ చెరుకును సాగు చేస్తున్నారని, కానీ ఫ్యాక్టరీ మూతపడడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. కాగా కోరుట్ల నియోజకవర్గానికి చెందిన రాజకీయ పార్టీ నాయకుడు చెన్నమనేని శ్రీనివాసరావు హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చెన్నమనేని శ్రీనివాసరావుకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. కోరుట్ల నియోజవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గానికి చెందిన పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ లో చేరిక

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి**

గంభీరావుపేట ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి నివాసంలో మంత్రి పోన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించినట్టు తెలిపిన రెడ్డి జేఏసీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు, గంభీరావుపేట మండల దమ్మన్నపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ అరుట్ల అంజిరెడ్డి తెలిపారు.

## వీర హనుమాన్ విజయాత్రను విజయవంతం చేయాలి



మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) : మెట్ పల్లి విశ్వహింద్ పరిషత్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఈనెల 22న మెట్ పల్లిలో నిర్వహించే వీర హనుమాన్ విజయయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. మంగళవారం పట్టణంలో సంబంధిత కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22న పట్టణంలో శోభయాత్ర జరగనున్నట్లు తెలిపారు. ఆరపేట శివాలయం నుండి శోభయాత్ర ప్రారంభమవుతుందని, అయ్యప్ప స్వామి దేవాలయం వరకు శోభయాత్ర కొనసాగుతుందని తెలిపారు. హిందూ బాంధవులు అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వేసవిలో అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి ) : వేసవికాలములోఅగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి మల్లికార్జున్ అన్నారు.మంగళవారం వేసవిలో జరుగు అగ్నిప్రమాదాల గురించి పట్టణంలో అవగాహన కల్పించారు. ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అపార్టుమెంట్లల్లో అగ్నిప్రమాదాలు ఎక్కువగా విద్యుత్, మరియు గ్యాస్ సిలిండర్ ల ద్వారానే జరుగుతాయని తెలిపారు. గ్యాస్ సిలిండర్ వాల్వులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని , వంటగ్యాస్ వాడటం పూర్తి కాగానే వాల్వ్ ను ఆఫ్ చేయాలన్నారు,చిన్నపిల్లలకు అగ్గిపెట్టె, లైటర్ మొదలైన పరికరాలు ఇవ్వకూడదని, ఐ ఎస్ ఐ మార్క్ కలిగిన విద్యుత్ వైర్లు వదలని, కాల్చిన సిగరెట్ నీ అజాగ్రత్తగా పడవేయరాదన్నారు.i కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గోన్నారు.

## కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ ని గెలిపించుకుందాం



దుమ్మిరావుపేట ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి): బండి సంజయ్ నీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో కరపత్రాల పంపిణీ చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్ బూత్ అధ్యక్షులు చిలుక ఎల్లం నాయకులు ప్రశాంత రావు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సౌత్ ఇండియా కరాటే, కుంగ్ ఫు పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

సుల్తానాబాద్, ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సౌత్ ఇండియా కరాటే,కుంగ్ ఫు పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు.ఈ నెల 14వ తేదీ ఆదివారం హైదరాబాదులో జరిగిన సౌత్ ఇండియా కరాటే, కుంగ్ ఫు చాంపియన్ షిప్ పోటీల్లో జి హర్షవర్ధన్ కట,స్పారింగ్ విభాగంలో బంగారు పథకం సాధించగా జి రిషివర్ధన్, ఎం శ్రీహాన్, పి అభిరామ్ కట,స్పారింగ్ విభాగంలో బంగారు పతకాలు సాధించారు.ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వీయ రక్షణకు,ఆత్మ రక్షణకు కరాటే ఇంతగానో దోవతో పడుతుందని, అదేవిధంగా త్వరలో కరాటే సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆసక్తిగల విద్యార్థులు ఇండియన్ పబ్లిక్ పాఠశాల లో సంప్రదించాలని అన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం

**రెవెన్యూ డివిజన్ అధికారి రంగయ్య**



సుల్తానాబాద్ ఏప్రిల్ 16( ప్రజా జ్యోతి) ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని రెవెన్యూ డివిజన్ అధికారి రంగయ్య అన్నారు ప్రజలకు నచ్చిన వ్యక్తికి పట్టం కట్టేదీ ఓటే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో సామాన్యుడి వజ్రాయుధం ఎవరు పరిపాలించాలో నిర్ణయించుకునే సదావకాశం ఓటు ద్వారా నిర్ణయించబడుతుందని సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభమైన ఓటు అవగాహన సదస్సును జెండా ఊపి ప్రారంభించిన రెవెన్యూ డివిజన్ అధికారి రంగయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత యువతరంపై ఉందని, అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకుని వినియోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ ఎంపీడీవో ఎంపీడీవో దివ్య దర్శన్ రావు ఎంపీఓ ఫయాజ్ మున్సిపల్ కార్య సిబ్బంది ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు వివిధ శాఖల అధికారులు పలువురు పాల్గొన్నారు

## అనుమతులు లేకుండా నల్లమట్టిని తరలిస్తున్న వారిపై సుమోటో కేసు

**ఎస్సై అబ్దుల్ రహీం**

మల్యాల, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలంలోని బల్వంతపూర్ గ్రామ శివారులో చెరువు నుండి నల్లమట్టి ని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తీస్తున్న భారతపు శేఖర్ మరియు ఎనిమిది టిప్పర్ల ఓనర్ మరియు డ్రైవర్ ల పైన సుమోటో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్సై అబ్దుల్ రహీం తెలిపారు.



# కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి ఏర్పాట్ల రివ్యూ మీటింగ్

**జిల్లా అడిషనల్ కలెక్టర్ దివాకర్**
**స్వాములకు భక్తులకు ఇబ్బందులు కాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి**





మల్యాల, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) : తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు పుణ్యక్షేత్రంలో ఏప్రిల్ 23 వ తేదీ చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా 22 నుండి 24 వ తేదీ వరకు జయంతి ఉత్సవాల నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లపై కొండగట్టు కార్యాలయంలో అన్ని శాఖలతో మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అదనపు కలెక్టర్ దివాకర్ మాట్లాడుతూ చిన్న హనుమాన్ జయంతికి వచ్చే దీక్ష స్వాములు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో స్వామివారి దర్శనం చేసుకునే విధంగా చూడాలని ముఖ్యంగా త్రాగునీరు,వాహనాల రాకపోకలు,ఆంజనేయ స్వామి దర్శనం ప్రసాదాల సూచిక, శానిటైజేషన్, వైద్యం ముఖ్యమైన విషయాలపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు.

### చలివేంద్రాల ఏర్పాటు

ముఖ్యంగా వేసవి కాలం దృష్ట్యా త్రాగునీటి సరఫరాలో అధిక ప్రాధాన్యత కల్పించాలని,అందుకు ఎక్కువ మొత్తంలో చలివేంద్రాలను భక్తులు వెళ్ళే దారుల వెంబడి ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

వాహనాల పార్కింగ్ రాకపోకలు ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యంకు 7 వాహన పార్కింగ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు, వాహనాల రాకపోలు కాలవల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా పోలీస్ శాఖ వారు పర్యవేక్షించాలని ఆయా ప్రాంతాలలో నీడ ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తూ త్రాగునీటి వసతి కల్పించాలని,మరుగుదొడ్ల శానిటైజేషన్ నిర్వహించాలని,రాత్రి వేళ్ళలో లైటింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు.

### భక్తులకు స్వాములకు దర్శనానికి దారి

దీక్ష స్వాములకు భక్తులకు మాల ధారణ మంటపం,కేశ ఖండన ప్రాంతాలు,కోనేరు,స్వామి వారి దర్శనానికి,ప్రసాదాలకు వెళ్లే మార్గాలను అర్థమయ్యే విధంగా సూచికలను ఏర్పాటు చేయాలని భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఎప్పటికప్పుడు శానిటైజేషన్ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు.3 కేశ ఖండన ప్రాంతాలు,125 షవర్లు ఏర్పాటు చేస్తున్నామని నాసర్ కడుక్కోరా తెలిపారు. 50 సిసి టివీలతో పాటు మరో 50 అదనంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

### వైద్య సేవలు

భక్తులకు ఓఆర్ఎస్,ప్రధమ చికిత్స కు సంబంధించిన మందుల ఏర్పాటు చేయనున్నట్లు వైద్యశాఖ అధికారులు తెలిపారు.అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 6 మెడికల్ క్యాంపులను,2 అంబులెన్సులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పారిశుధ్య పనులకు సంబంధించి జిల్లా పంచాయతీ అధికారి నేతృత్వంలో విధులు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమాల నిర్వహణ బాధ్యత జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి,డిప్యూటి సి.ఈ.ఓ.ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, భక్తులు ప్రసాదం కొనుగోలుకు ఎక్కువ మొత్తంలో కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. నిరంతర పారిశుద్ధ్యం నిర్వహించడానికి 380 మంది పారిశుద్ధ్య పనివారిని నియమిస్తున్నామని తెలిపారు.కోనేరులోని నీటినీ శుభ్రపరచాలని తెలిపారు.పోలీస్ కంట్రోల్ రూం,మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి రాత్రి వేళల్లో కాలి నడకన వచ్చే భక్తులకు ముందస్తు జాగ్రత్తలో భాగంగా రేడియం స్టిక్కర్లను అందించడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర సమయాల్లో వినియోగించుకోవడానికి 2 అగ్నిమాపక వాహనాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. స్వామి వారి ప్రసాద కౌంటర్లు 12 ఏర్పాటు చేయగా రద్దీ వల్ల కొంత భక్తులు ఇబ్బంది పడగా ప్రస్తుతం మరో మూడు కౌంటర్లు పెంచి 15 కౌంటర్లు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు. డిఎస్పి రఘునందన్ మాట్లాడుతూ భద్రతా కారణాల దృశ్య గత హనుమాన్ చిన్న జయంతి కి 40 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రద్దీ పెరిగి అవకాశం ఉండడంతో మరో 50 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. మెట్ల దారి గుండా వస్తున్న భక్తులకు భద్రత దృశ్య మెట్ల దారిలో సిసి కెమెరాలను ఏర్పాటు గురించి ఆయన ప్రస్తావించారు. సమావేశంలో ఆర్డిఒ పి.మధుసూధన్,డిఎస్పీ రఘు చందర్,ఆలయ ఈవో ఏ.చంద్రశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి. శ్రీధర్,జిల్లా అటవీ అధికారి వెంకటేశ్వర్లు, ఆయా మండల తహశీల్దార్లు,ఎంపిడిఓలు, జిల్లా, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ శ్రీ విద్యాభారతి స్కూల్‌లో ఘనంగా యుకెజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పత్రాల బహుకరణ



ప్రజాజ్యోతి,కరీంనగర్: ప్రాథమిక విద్య విద్యార్థులకు చాలా కీలకమైనదని వారికి అవగహాన కల్పించడానికై అన్ని రకాలుగా సమాచారం అందించాలని తద్వారా వారికి విషయాల సులభంగా అర్థమవుతాయని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి స్థానిక కిసాన్ నగర్ లోని అల్ఫోర్స్ శ్రీ విద్యాభారతి స్కూల్లో యుకెజీ విద్యార్థులకు గ్రాడ్యువేషన్ డే పేరుతో నిర్వహింపబడిన ప్రశంస పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాలుగా సమాచారం అందించాలని వారికి పరిశోధనాత్మంగా సమాచారం అందించి ఆసక్తి పెంపొందించాలని కోరారు. ప్రాథమిక విద్యలో చాలా విషయాలు ఉంటాయని వాటిని విద్యార్థులకు వివిధ రకాలుగా ఆసక్తి పెంపొందించే విధంగా పోటీతత్వం పెరిగేలా విద్యనందించాలని చెప్పారు. వివిధ సందర్భాలను విశ్లేషించి ముందుంజలో ఉండే విధంగా ప్రేరేపించాలని సూచించారు. తల్లితండ్రులు కూడా పిల్లలకు వివిధ విషయాలను చాలా సృజనాత్మకంగా వినూత్నంగా తెలియపర్చి అగ్రగామిగా నిలిపి ఆదర్శంగా ఉండాలని కోరారు. నేడు వివిధ అభివృద్ధి చెందిన దేశాలు సైతం చాలా ఉత్తమమైన భోధన పద్ధతులను అవలంభిస్తూ అభివృద్ధిని రెట్టింపు చేస్తున్నదని తెలిపారు. తరగతి గదుల్లో విద్యార్థులకు చాలా విషయాలు తెలియపరిచేవి ఉంటాయని అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా మారి విద్యార్థులకు వివిధ విషయాల పట్ల అవగహాన కార్యక్రమాలు నిర్వహించి ముందుకు కొనసాగలని పేర్కొన్నారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో యుకెజీ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రతిభావంతులకు ప్రతాలను సమర్పించే విధంగానే చిన్నారులకు ప్రతాలను అందచేయడం జరిగిందని తెలిపారు. విశ్వవిద్యాయాల్లో విద్యార్థులకు ఏ విధంగా గ్రాడ్యువేషన్ కార్యక్రమాన్ని అదే రీతిలో చాలా చక్కగా నిర్వహించడం జరుగుతుందని హార్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యర్థులకు ప్రాధమికంగా పరీక్షను నిర్వహించి ప్రతిభ ఆధారంగా పత్రాలను ప్రదానం చేయడం జరుగుతుందన్నారు.వేడుకల సందర్భంగా విద్యార్థులు ఆలపించిన రైమ్స్, స్టోరీస్, పజల్స్ మరియు వివిధ ఫన్నీ గేమ్స్ కార్యక్రమానికి వన్నె తెచ్చా యి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరడానికి గాంధీభవన్ కు బయలుదేరిన బిజెపి,బిఆర్ఎస్ పార్టీల నాయకులు



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరడానికి గాంధీభవన్ కు బిఆర్ఎస్,బిజెపి పార్టీల నాయకులు కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు ఆధ్వర్యంలో హైదరాబాదుకు బయలుదేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతూ బిజెపి నాయకులు జేఎన్ వెంకట్, ఆకుల లింగారెడ్డి, మెట్ పల్లి పట్టణ,ఇబ్రహీంపట్నం మల్లాపూర్, మండలాల బిజెపి, బిఆర్ ఎస్ పార్టీల ముఖ్య నాయకులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర నాయకులు గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ఆయన పేర్కొన్నారు. వారి రాక తో కాంగ్రెస్ పార్టీ బలం మరింత పెరిగిందని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో కాంగ్రెస్ గర్ వాపస్ అనే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాత కార్యకర్తలు తిరిగి పార్టీలకు వస్తున్నారని వారి రాకను స్వాగతిస్తున్నామని అన్నారు.ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్రెడ్డి,జెట్టిలక్ష్మణ్, నర్సాగౌడ్ మెట్ పల్లి పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయదారుల అరెస్ట్

ఇల్లంతకుంట ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి) కరీంనగర్ నుండి ఇల్లంతకుంట కు గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను మహారాజుల కాలనీ వద్ద పట్టుపడ్డారని ఎస్ ఐ ఎల్ రాజు తెలిపారు. ఆయన మంగళవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ కరీంనగర్ నుండి ఇల్లంతకుంటకు గంజాయి తీసుకొని వస్తున్నారని సమాచారం రాగా పోలీస్ సిబ్బందితో కలిసి మహారాజుల కాలనీ వద్ద నిందితులు కృష్ణంరాజు భరత్ వినాయక్ , భూపేంద్ర కుమార్ లను పట్టుకొని వారి వద్ద నుండి గంజాయి 130 గ్రాములు , మోటార్ సైకిల్, సెల్ ఫోన్ సీజ్ చేసి రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సిరిసిల్ల రూలర్ సీఐ సదన్ కుమార్ ఎస్ఐ రాజు ను , పోలీస్ సిబ్బందిని అభినందించారు. ప్రజలు గంజాయి కి సంబంధించిన సమాచారం ఏదైనా తెలిస్తే పోలీస్ కు సమాచారం అందించాలని. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్ ఐ తెలిపారు.

## మున్సిపల్ అధికారిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి) : మున్సిపల్ అధికారి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మెట్ పల్లి టెంట్ హౌజ్ యూనియన్ అధ్యక్షుడు కోటగిరి అరుణ్ గౌడ్ వివరాల్లోకి వెళ్లితే మంగళ వారం పట్టణంలోని మహాలక్ష్మి టెంట్ హౌజ్ యజమాని గత టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమానికి టెంట్ హౌజ్ సంభందించిన సమాన్ మొదటి నుండి పూర్తి అయేసరికి సమాన్ వేయగా నేటి వరకు బిల్లు చెల్లించకుండా ఇబ్బంది గురిచేస్తున్నడని ఎప్పుడు ఆడిగిన తరవాత ఇస్తానని మున్సిపల్ చుట్టూ తిప్పిస్తున్నాడని అలాగే ఈ నెల 14న శనివారం సాయంత్రం ఫోన్ చేసి సోమవారం నుండి పిల్లలకు పరీక్షలు ప్రారంభం అవుతున్నదున్న స్కూల్ ఫీజు కట్టాలని లేనియెడల పరీక్షలు రాయనియారని నాకు వచ్చే 42వేల నుండి కొంత డబ్బులు ఐన ఇవ్వాలని కోరగా ఒక్క రూపాయి లేవుని ఎక్కువగా మాట్లాడితే మా మున్సిపల్ నుండి ఏమిచేయలనో అది చేస్తామని బెదిరింపులకు పాల్పడ్డాడని అలాగే ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ కేసు పెడ్తానని ఆయన ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## బీరుపూర్ మండల్ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

బీరుపూర్, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) బీరుపూర్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మండపంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో బీర్ పూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిజామాబాద్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి జెడ్పీ చైర్మన్ దావ వసంతసురేష్, ఎన్నికల ఇంచార్జి, లోక బాపురెడ్డి సమావేశంలో పాల్గొన్న అనంతరం శ్రీ లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాల రాంచందర్ రావు, నారపాక రమేష్, కొలుముల రమణ, ముక్క వెంకటేష్, మహిపాల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

**రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద మూడంచెల భద్రత వ్యవస్థ**

**సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నామినేషన్ల నేపథ్యంలో చేయాల్సిన ఏర్పాట్లను రామగుండం పోలీస్ కమిషనర్, డి.సి.పి లతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్**





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) ఏప్రిల్ –16: లోక్ సభ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ డి.సి.పి. – ఎం. చేతన లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ గేట్ నుంచి రిటర్నింగ్ అధికారి చాంబర్ వరకు కల్పించాల్సిన భద్రతను పరిశీలించారు. అంతకు ముందు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో లోక్ సభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, డి.సి.పి. – ఎం. చేతన లతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉన్నామని, నామినేషన్ వేసే అభ్యర్థులను పూర్తి సౌకర్యాలతో రిసీవ్ చేసుకునేందుకు, నామినేషన్ పత్రాలను జాగ్రత్తగా తీసుకునే విధంగా సన్నద్ధంగా ఉన్నామని అన్నారు. నామినేషన్ల స్వీకరణ తర్వాత నామినేషన్ల స్క్రూటీని ప్రక్రియ, ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపుకు పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నామని అన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని వస్తే వారి నామినేషన్ దాఖలు ప్రక్రియ త్వరగా ముగుస్తుందని, సజావుగా ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ చేపట్టేందుకు సన్నద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ, నామినేషన్ స్వీకరణ ప్రక్రియ జరిగే సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద మూడంచెల భద్రత వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ గేటు వద్ద పోలీస్ అధికారులు మొదటి దశలో, ఆర్మ్ ఫోర్స్ తో రెండవ దశలో, రిటర్నింగ్ అధికారి చాంబర్ వద్ద పారా మిలటరీ ఫోర్స్ తో మూడవ దశ భద్రత ఉంటుందని తెలిపారు. నామినేషన్ వేసే సమయంలో ర్యాలీ నిర్వహించే అభ్యర్థులు ముందస్తుగా సువిధా యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంతో ర్యాలీలకు అనుమతి ఇచ్చి, అవసరమైన భద్రత కల్పిస్తామని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ వేర్వేరు పాయింట్లు ఏర్పాటు చేశామని, ఎగ్జిట్ పాయింట్ వద్ద వాహనాల పార్కింగ్ సౌకర్యం కల్పించామని, నామినేషన్ దాఖలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అభ్యర్థులు సైతం తమ వంతు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.సి.పి. క్రిష్ణ, సి.ఐ. క్రిష్ణ, తహసిల్దార్ రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, సంబంధిత పోలీస్, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కనికరం లేని కొడుకులకు,కోడళ్లకు కౌన్సెలింగ్



జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) : కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులు ,కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వ ర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సెలింగ్ చేయ దంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ,బాగోగులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చా రు. మంగళవారం అసోసియేషన్ కార్యాలయంకు ఆ కొడుకులు,కోడళ్లను ఆ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయోవృద్ధుల చట్టంపై అవగాహన కల్పించి, తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే ట్రిబ్యునల్ అధికారి ఆర్డీవోకు 6మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించేవీలు ఆ చట్టంలో ఉందని, మాయ మాటలతో,బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సెలింగ్ చేశారు.జిల్లా కేంద్రానికి చెందిన చెల్కల అనసూయను ఆమె ముగ్గురు కుమారులు పోషించడం లేదని ,పెద్ద కోడలు,చిన్న కోడలు వేధింపులకి గురి చేస్తున్నారని, వెల్కటూర్ మండల కేంద్రానికి చెంది 20 ఏళ్లు గా జగిత్యాల లో అద్దెకు ఉంటు కూరగాయలు అమ్ముకుంటూ జీవిస్తున్న గంటలహన్మాండ్లు,రాజమ్మఅనే వృద్ధులను జగిత్యాలలోనే చిరు వ్యాపారాలుచేసుకుంటున్న ఇద్దరు కుమారు లు తమను పోషించడం లేదని, కోడళ్లు వేధింపులకు గురిచేస్తున్నారని , సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కు ఫిర్యాదు చేయడంతో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం,వి.ప్రకాశ్ రావు, పట్టణ ఆద్యక్షుడు పి.సతీశ్రాజ్ ,ఎం.డి.యాకూబ్ తదితర సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆ కనికరం లేని కొడుకులు, కోడళ్లకు మంగళవారం ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఉన్న అసోసియేషన్ కౌన్సెలింగ్ కేంద్రంలో కౌన్సెలింగ్ ఇవ్వడంతో ఆ కొడుకులు,కోడళ్లు ఆ తల్లిదండ్రులను పోషిస్తామని,లేకుంటే తమపై చట్ట ప్రకారము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో కు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని ఒప్పంద పత్రం స్టాంప్ పేపర్లపై రాసిచ్చారు. ఈ కౌన్సెలింగ్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.హన్మంత్రెడ్డి, ఎం.డి.యాకుబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, పట్టణ అధ్యక్షుడు పి.సతీశ్ రాజ్,కొయ్యడ సత్యనారాయణ, బొబ్బాటి కరుణ, కొడుకులు, కోడళ్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిజెపివి కల్లబొల్లి మాటలు దొంగ దీక్షలు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి**

ముస్తాబాద్ ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి,జెడ్పిటిసి గుండం నర్సయ్య పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తీసుకొచ్చి వందలాది మంది రైతులను పొట్టన పెట్టుకున్న ఈ బీజేపీ నాయకులు వీళ్లు దీక్షలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది అని అన్నారు.ఇటీవలే కురిసిన వడగండ్ల వానకు కేంద్రం నుంచి ఒక్క పైసా కూడా తీసుకురాని అసమర్థ కిషన్ రెడ్డి ఈరోజు రైతుల పట్ల కపట ప్రేమ చూపించడం హాస్యాస్పదమన్నారు.గతంలో వడ్ల కొనుగోలులో ఈ బీఆర్ఎస్,బిజెపి దొంగ నాటకాలు ఆడి వడ్ల కొనుగోలులో జాప్యం చేసి రైతులను అరి గోస పెట్టిన సంగతి తెలంగాణ ప్రజలు ఇంకా మర్చిపోలేదు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ సీజన్లో ఇప్పటికే 2.69 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని,ఆఖరి గింజ వరకు కొనుగోలు చేసి తీరుతమని రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్న కూడా ప్రభుత్వం పై బురద జల్లె ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ నాయకులకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్తారన్నారు.ఎన్నికలు ఉన్నాయి అని చెప్పి దొంగ దీక్షలు దొంగ నాటకాలు మానుకొని ఎలక్షన్ కలెక్షన్ లాగా కాకుండా తెలంగాణకు ఉపయోగపడే పనులు చేయండి అని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజి రెడ్డి,ప్యాక్స్ డైరెక్టర్ కొండల్ రెడ్డి,ఎస్సీ బీసీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు,శీల ప్రశాంత్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్,నామాపూర్ వెంకట్రావుపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు గన్నె భాను రెడ్డి, కస్తూరి రాజి రెడ్డి,సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి,వెల్మల రాంరెడ్డి,గూడ లక్ష్మా రెడ్డి,మామిండ్ల ఆంజనేయులు,పొతారం నవీన్ గౌడ్,శివ గౌడ్,కొట్టూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం చేసిన యువకుడు



కథలాపూర్, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి): సకాలంలో రక్తదానం చేసి ప్రాణాలను మారంపెల్లి వినోద్ కాపాడి స్ఫూర్తిగా నిలిచారు. కోరుట్ల మండలం నాగులపేటకు చెందిన ఓ మహిళ గుండె సంబంధిత శస్త్ర చికిత్స కోసం కరీంనగర్ ప్రతిమ ఆసుపత్రిలో చేరగా వెంటనే ఏ పాజిటివ్ రక్తం అవసరం అని వైద్యులు సూచించారు. విషయం తెలుసుకున్న కథలాపూర్ మండలం భూషణరావుపేట గ్రామీణ వైద్యుడు బత్తుల శ్రీనివాస్ గౌడ్ ఆ వర్గం రక్తం ఉన్న మారంపెల్లి వినోద్ ను ప్రతిమ ఆసుపత్రికి తీసుకెళ్లి రక్తదానం చేయించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసిన యువకుడిని బాధిత మహిళ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### పార్లమెంట్ ఎన్నికల్లో అధిక మెజార్టీ లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలి

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య**



ముస్తాబాద్ ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి మరియు అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి వెళ్లి వివరించి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు,నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### బేటీ బచావో బేటి పడావో కార్యక్రమంపై అవగాహన





పెద్దపల్లి ప్రతినిధి,( ప్రజా జ్యోతి) ఏప్రిల్- 16: మహిళలు, పిల్లల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలపై మహిళా సంఘాల సభ్యులు, వివో లు అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న అన్నారు. మంగళవారం కల్వచర్ల గ్రామంలోని మహిళా సంఘాల వి.వొ సమావేశంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న పాల్గొని బేటీ బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను,మహిళ హక్కులను వివరిస్తూ, అలాగే మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.వొ.-ఎ.కనకలక్ష్మి, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో టిఆర్ఎస్ ఖాళీ

**కాంగ్రెస్ లోకి వలసల జోరు**

హుజురాబాద్ / ప్రజా జ్యోతి : కాంగ్రెస్ లోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా టిఆర్ఎస్ కు చెందిన నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ లో చేరుతున్నారు. టీఆర్ఎస్ నాయకులు, హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి విజయ్ కుమార్ తన అనుచరులతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మొదటగా కాంగ్రెస్ నుండి గెలిచిన విజయ్ కుమార్ టిఆర్ఎస్ లో చేరి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. కాగా ఇటీవల హుజురాబాద్ లో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతేకాకుండా సీనియర్ నాయకులు దొంత రమేష్ కూడా గతంలో కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ లో చేరి ప్రస్తుతం తిరిగి కాంగ్రెస్ గూటిలోకి చేరారు. జమ్మికుంటలో సైతం మున్సిపల్ వైస్ చైర్మన్ కూడా టిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు.

**జీవం పోసిన ఉప ఎన్నికలు**

హుజురాబాద్ ఉప ఎన్నికలు నియోజకవర్గంలోని పలువురు నాయకులకు జీవం పోశాయి. హుజురాబాద్ 35 ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని లక్ష్యంతో టిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వం పని చేసింది ఈ సందర్భంగా ఇతర పార్టీలో ఉన్న నాయకులకు పెద్ద ఎత్తున నజరాణాలు ఇచ్చి టిఆర్ఎస్లో చేర్చుకున్నారు. పీకల్లోతూ అప్పుల్లో కూరుకుపోయిన నాయకులకు ఉప ఎన్నికల మూలంగా పెద్ద ఎత్తున నిధులు సమకూరాయి. దీంతో వారి అప్పులను తీర్చుకున్నారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తిరిగి అధికార పార్టీలోకి చేరుతున్నారు.

**సొంత ప్రయోజనాల కోసం**

నియోజకవర్గంలో చాలామంది నాయకులు వారి సొంత ప్రయోజనాల కోసమే పార్టీలు మారుతున్నారు. కేవలం అధికారం, డబ్బు కోసమే పార్టీలు మారుతున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వెళ్లడం కొంతమంది నాయకులకు పరిపాటిగా మారిందని విమర్శలు వస్తున్నాయి. నాయకులు పార్టీలు మారుతున్న తీరుపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీలు మారిన నాయకులకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధమయ్యారు.

# ప్రతి ఒక్కరం ఓటేద్దాం



**పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య**
**మే 13న జరిగే పోలింగ్ లో ప్రతి ఓటరు పాల్గొనాలి**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -16: లోక్ సభ ఎన్నికల పోలింగ్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలని పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య తెలిపారు. మంగళవారం పెద్దపల్లి జిల్లాలో ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ నిర్వహించిన పలు స్వీప్ కార్యక్రమాలలో పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య పాల్గొన్నారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో నిర్వహించిన ఓటర్ అవగాహన ర్యాలీ, పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాలలో నిర్వహించిన ఓటర్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి సహాయరిటర్నింగ్ అధికారి బి.గంగయ్య మాట్లాడుతూ, ప్రతి ఒక్క ఓటరు తప్పనిసరిగా పోలింగ్ లో పాల్గొనాలని, ప్రజలను చైతన్య పరిచేందుకు ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో మన ఓటు హక్కుతో మన పాలకులను ఎన్నుకోవడం జరుగుతుందని, మే13న జరిగే పోలింగ్ లో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. బసంత్ నగర్ లోని కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీలో స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో, మండల పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించి ఓటు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, సి.డి.పి.ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ధరకు ప్లాట్స్ ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తి అరెస్టు



**వేములవాడ డిఎస్పీ నాగేంద్రాచారి.**

సిరిసిల్ల టౌన్: ఏప్రిల్16(ప్రజా జ్యోతి ) హైదరాబాద్, గజ్వేల్ పరిసర ప్రాంతాల్లో ఓపెన్ ఫ్లాట్స్ తక్కువ ధరకి ఇప్పిస్తానని అమాయక ప్రజల వద్ద అధిక మొత్తంలో డబ్బులు వాసులు చేసి వారికి రిజిస్ట్రేషన్ చేయకుండా బేదరింపులకు పాల్పడిన మేరుగు బాబు ని కొనరావు పేట్ పోలీస్ లు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు డిఎస్పీ నాగేంద్రాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ హైదరాబాద్, గజ్వేల్ పరిసర ప్రాంతాలలో తక్కువ ధరకే ఓపెన్ ప్లాట్స్ ఇప్పిస్తానని, ఉద్దేశ్యపూర్వకంగా అమాయకుల దగ్గర డబ్బులు వసూలు చేసి ఏ విధమైన రిజిస్ట్రేషన్ చేయకుండా మరియు వారి డబ్బులు తిరిగి చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తూ, ఆ విషయమై అడగడానికి వెళ్లిన బాధితులపై దాడికి ప్రయత్నించిన విషయమై కొనరావుపేట మండలానికి చెందిన మామిడిపల్లి గ్రామానికి చెందిన సాసాల పద్మ, రామన్నపేట గ్రామానికి చెందిన చెర్ల భూదవ్వ ల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి, సదరు నేరాలకు పాల్పడుతున్న కొలనూర్ గ్రామానికి చెందిన మేరుగు బాబు ను అదుపులోకి తీసుకొని విచారించగా, తను చేసిన నేరాలను ఒప్పుకొని, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు వ్యక్తుల నుండి, హైదరాబాద్, గజ్వేల్ ప్రాంతాల్లో తక్కువ ధరకు ఓపెన్ ప్లాట్స్ ఇప్పిస్తానని, అతి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు అర్జించవచ్చని నమ్మించి, వారి దగ్గర నుండి లక్షల్లో డబ్బులు వసూలు చేసి, తన స్వంత అవసరాలకు అట్టి డబ్బులను వాడుకొని, భాదితులకు రకరకాల కారణాలు చెపూ రిజిస్ట్రేషన్ వాయిదా వేసేవాడినని, ఎవరైనా డబ్బు బలవంతం చేస్తే చంపివేస్తానని బెదిరించేవాడినని తను చేసిన నేరం ఒప్పుకోవడంతో, అతడిని కోర్టు నందు ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పీ తెలిపారు.

# కాంగ్రెస్ జన జాతర సభలో పచ్చి అబద్ధాలు మాట్లాడిన సీఎం క్షమాపణ చెప్పాలి

**ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు**
**దుమాల గంగారాం మాదిగ**

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డి రాజకీయంగా జడ్పిటిసి నుండి మొదలుకుంటే ఎంపీ అయ్యేదాకా మాదిగలే అండగా నిలిచారని అలాంటి మాదిగలను రాజకీయంగా ఎదగకుండా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మాదిగల వ్యతిరేకి అయినా మల్లికార్జున్ ఖర్గే తో కలిసి మాదిగలను అణిచివేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అని మహజన సోషలిస్ట్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం మాదిగ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాల పట్టణంలో ప్రెస్ క్లబ్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతనలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నారాయణఖేడ్ కాంగ్రెస్ జన జాతర సభలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణలో మాదిగలలో ఆయనకు ప్రచారం లేనప్పుడు మందకృష్ణ మాదిగ ఏర్పాటు చేసిన ప్రతి బహిరంగ సభకు రేవంత్ రెడ్డిని ఒక అతిథిగా పిలిచి రేవంత్ రెడ్డి అందరికీ దగ్గర అయ్యేలాగా రాజకీయంగా ఆయనకు మంచి గుర్తింపు తెచ్చిందే మందకృష్ణ మాదిగ అని అలాంటి మందకృష్ణ మాదిగను విమర్శించే స్థాయి సీఎంకు లేదని అన్నారు. రేవంత్ రెడ్డి రాజకీయాల మొదలు పెట్టమందుకే మందకృష్ణ మాదిగ దేశం మొత్తం మాదిగల వైపు చూసే ఉద్యమాన్ని నడిపిన ఘనత మంద కృష్ణ మాదిగ గారిదని అన్నారు. కేసీఆర్ రేవంత్ రెడ్డిని అరెస్టు చేపించి ఆయన కూతురు పెళ్లి వరకు కూడ బెల్ మంజూరు చేపించక పోతే మందకృష్ణ మాదిగ గారే రేవంత్ రెడ్డికి అండగా నిలిచారని ఆయన గుర్తు చేశారు. ప్రతిసారి ప్రతి సభలో మాదిగల వల్లనే జడ్పిటీసీ అయ్యానని ఎమ్మెల్యేని అయ్యానని ఎంపీని అయ్యానని ఎన్నో సందర్భాల్లో రేవంత్ రెడ్డి చెప్పిన విషయాలు మర్చిపోవద్దని అన్నారు. ఇప్పటికైనా మాదిగలకు క్షమాపణ చెప్పి తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఎంపీ స్థానాలలో వరంగల్, నాగర్ కర్నూల్ టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కంటోన్మెంట్ అసెంబ్లీ సెగ్మెంట్లో మాదిగల అభ్యర్థిని నిలబెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి సతీష్ మాదిగ, చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ బోనగిరి కిషన్ మాదిగ, చిర్ర లక్ష్మణ్ మాదిగ, ముప్పట్ల శేఖర్, జాగర్ల మహేష్, మాదిగ, మోర్తాడు రాజశేఖర్ మాదిగ చిట్యాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





## నిర్భయంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**తహసిల్దార్ జహీద్ పాషా**

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 16: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని తహసిల్దార్ జహీద్ పాషా ప్రజలకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంకేంద్రంలోర్యాలీ నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఓటు హక్కు పైప్రజలకు వివరించారుఈ కార్యక్రమంలో ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి ఎంప అఓ గోవర్ధన్ డిప్యూటీ తహసిల్దార్ ధీరజ్ఆర్ ఐ ఉదయశ్రీ అంగన్వాడి వర్కర్లు డీలర్లు సెక్రెటరీలు వీఆర్ఏలు వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలి

**జగిత్యాల రూరల్ మండలం ప్రత్యేక అధికారి బోనగిరి నరేష్**



జగిత్యాల రూరల్, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి) : ఆదర్శ పాఠశాలలను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కమిటీ సభ్యులు సహకరించాలని జగిత్యాల రూరల్ మండలం ప్రత్యేక అధికారి బోనగిరి నరేష్ అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ విధి విధానాలపైన శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరములో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండలం ప్రత్యేక అధికారి బోనగిరి నరేష్ పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా ఆదర్శ పాఠశాల కమిటీల బాధ్యతలు, వారు చేపట్టవలసిన పనుల ప్రధాన్యత వివరించారు. త్రాగునీరు, మరుగుదొడ్ల మరమ్మతులు, విద్యుత్ సౌకర్యం, పాక్షిక మరమ్మతులు చేపట్టాలని, మధ్యాహ్న భోజన నిర్వహణ, విద్యార్థులకు యూనిఫామ్ పంపిణి తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయులు, కమిటి చైర్మన్ మరియు సభ్యుల సహకారంతో సజావుగా నిర్వహణ చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అర్బన్ మండల ప్రత్యేక అధికారి రాజ్ కుమార్, మున్సిపల్ కమీషనర్ అనిల్ బాబు అర్బన్, రూరల్ ఎంపీడీఓలు, మాస్టర్ ట్రైనర్స్ మెప్మా ఏఓ శ్రీనివాస్ గౌడ్, ఎంపీఓ రవిబాబు, ఏఈలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏపీఎం గంగాధర్, సీసీలు, వివోలు, మెప్మా డీఎంసీ సునీత, టీఎంసీ రజిత, సీఓ రాధ, ఏలెఫ్, టీఎల్ఎఫ్ మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.









# కళ్యాణంకు ముస్తాబు

మొదటిపేజీ తరువాయి..

అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**సీతారామ కల్యాణం శివుడితో మనువు**

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో జరిగే రామ కల్యాణంలో శివపార్వతులు, జోగినిలు, హిజ్రాలు శివుడిని పెళ్లాడటం విశేషం. వేములవాడలో రామ కల్యాణమంటేనే హిజ్రాల సందడి మొదలవుతుంది. రాజన్న చెంత జరిగే రాములోడి పెళ్లికి భారీగా హిజ్రాలు, శివపార్వతులు, జోగినిలు హాజరుకానున్నారు. రాజన్న సన్నిధిలో సీతారాముల కళ్యాణోత్సవం జరుగుతుంటే స్త్రీ, పురుష బేధం లేకుండా శివపార్వతులు కొత్తబట్టలతో కాళ్లకి రాగి మట్టెలు, చేతులకు రాగి కంకణాలతో స్వామివారిని పెళ్లాడుతున్నట్లుగా ఊహించుకుంటూ చేతిలో త్రిశూలం, భుజానికి జోలే, నెత్తిలో జీలకర్ర, బెల్లంతో పరస్పరం తలంబ్రాలు పోసుకుంటారు. రాజన్న సన్నిధిలో రామకళ్యాణంలో శివుడిని పెళ్లాడటం అనాదిగా ఆచరణలో ఉంది. శివుడిని పెళ్లాడితే అనారోగ్య సమస్యలు, తమ ఇబ్బందులు తీరుతాయని శివపార్వతుల నమ్మకం. ఆలయంలో శ్రీరాజరాజేశ్వరుడి కల్యాణం నిర్వహించకముందు నుంచి రామకల్యాణం జరిపిస్తున్నారు. ఈ కల్యాణాన్నే చాలా మంది శివకల్యాణంగా ఊహించుకోవడంతో శివుడిని పెళ్లాడే సంస్కృతి మొదలైనట్లుగా ఆలయ పండితులు చెబుతుంటారు. అనంతరం కాలక్రమేణా రాజన్న కల్యాణం కూడా నిర్వహిస్తున్నారు. శ్రీసీతారాముల కళ్యాణం కోసం లక్ష మంది భక్తులకు పైగా ఆలయానికి వస్తారని అధికారులు అంచనాలు వేస్తున్నారు.

**కల్యాణ కార్యక్రమాలు ఇవీ..**

రాజన్న ఆలయంలో శ్రీసీతారామకల్యాణం సందర్భంగా పలు ప్రత్యేకపూజలు, కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం శ్రీరాజరాజేశ్వరుడికి సుప్రభాతం, ప్రాతఃకాలపూజలతో కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. రాజేశ్వరస్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, శ్రీలక్ష్మీగణపతికి అభిషేకము, శ్రీరాజరాజేశ్వరీదేవికి శ్రీసూక్త దుర్గాసూక్త లలితాసహస్ర అష్టోత్తర నామార్చన, రామాలయంలో శ్రీసీతారామచంద్రమూర్తి స్వామివార్లకు పంచోపనిషత్తు ద్వారా అభిషేకములు నిర్వహించనున్నారు. మూలవిరాట్టులకు కల్యాణం నిర్వహిస్తారు. ఎదుర్కొళ్ల కార్యక్రమంతో కళ్యాణవేదికకు శ్రీసీతారాముల ఉత్సవ మూర్తులను తీసుకవస్తారు. ఉదయం 11:59 గంటల నుంచి మద్యాహ్నం 1గంట వరకు కల్యాణం వివాహ తంతు పూర్తయిన తర్వాత యాగశాలలో పూర్ణాహుతి నిర్వహిస్తారు. సాయంత్రం గం.4.20ని.ల నుంచి రథోత్సవము నిర్వహిస్తారు. రాత్రి అద్దాల మండపంలో 7.30గంటలకు స్వామివార్లకు డోలోత్సవముతో శ్రీరామనవమి



ఉత్సవాలు. ముగుస్తాయి.

**సీతారామ కల్యాణానికి ఏర్పాట్లు**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ చైర్మన్ చాంబర్ ముందు కళ్యాణ వేదికను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ గోపురాలు ప్రాకారాల కు ప్రత్యేక లైటింగ్ తో ముస్తాబు చేశారు. ఆలయంలో అరటి బోదెలు, పుష్పాలతో అలంకరించారు.భక్తులకు నీడ కల్పించేందుకు ఆలయంలో చలువపందిళ్లు వేశారు. శ్రీ సీతారాముల కళ్యాణానికి వచ్చే భక్తులకు తాగునీరు అందించేందుకు చలివేంద్రాలను 12 చోట్ల ఏర్పాటు చేశారు. వైద్యశాఖ నుంచి ప్రాథమిక చికిత్సకేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ అంబులెన్స్లను అందుబాటులో ఉంచారు. గుడి చెరువు ప్రాంగణంలో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. డీఎస్పీ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బందోబస్తు నిర్విస్తున్నారు. కళ్యాణం వీక్షించేందుకు ఎల్ఈడి తెరలను ఏర్పాటు చేశారు







## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులకు అవగహన సదస్సు



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి మండలంలోని అమ్మా ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులైన మహిళా సంఘాల అధ్యక్షులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో యంపీఓ అవగాహన కల్పించారు. పాఠశాలల అభివృద్ధి కోసం వచ్చిన నిధులను అవసరాల ప్రాధాన్యత క్రమంలో ఉపయోగించుకోవాలని సూచించారు. పాఠశాలలో త్రాగునీరు,మరుగుదొడ్లు, విద్యుత్, తరగతి గదుల మరమ్మత్తులను చేపట్టవచ్చని తెలిపారు. ప్రతి తరగతి నిండి ముగ్గురు విద్యార్థుల తల్లితండ్రులను తీసుకొని కమిటీ ఏర్పాటు చేయాలని ఈ కమిటీ పాఠశాలలో కనీస సౌకర్యాలు కలిగేలా చూడాలని, మధ్యాహ్న భోజనం,విద్యార్థులకు దుస్తుల పంపిణీ, పాఠ్యపుస్తకాల పంపిణీ, ఉపాధ్యాయుల హాజరు, తదితర అంశాలను పర్యవేక్షిస్తూ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తారాన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఎపిఎం విమోచన, సీసీ లు వెంకటరమణ, పురుషోత్తం, అశోక్, శ్రీనివాస్,ఉపాధ్యాయులు, మహిళా సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన చెన్నమనేని శ్రీనివాసరావు

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 16 ( ప్రజా జ్యోతి) : హైదరాబాద్ గాంధీ భవన్ లో మంగళవారం టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అట్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో చెన్నమనేని శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుకు వారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులో భాగంగా టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావు, కోరుట్ల



నియోజకవర్గ ఇంచార్జ్ నర్సింగరావు ల ఆధ్వర్యంలో జెఎన్ సునీత వెంకట్, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## తెలంగాణ టేబుల్ టెన్నిస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడికి సన్మానం



సుల్తానాబాద్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన బొల్లి సత్యనారాయణ ను పెద్దపల్లికి చెందిన ఆ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ మేరకు మంగళవారం సాయంత్రం సుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పెద్దపల్లి తెలంగాణ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడం అజయ్, కోశాధికారి దాసోహం గోపికృష్ణ, జాయింట్ సెక్రెటరీ ఇక్బాల్, ప్రవీణ్, శివ, అజ్జు కార్యవర్గ సభ్యులు ప్రణయ్, సీనియర్ క్రీడాకారుడు ముస్తఫా, పరమేష్ పాల్గొన్నారు.